పెన్ పవర్
ప్రజాగళానికి అక్షర రూపం
తెలుగు దిన పత్రిక
తూర్పుగోదావరి
ఆదివారం | 25, మార్చి 2018 | పేజీలు 8

# జెఎన్‌టియుకెలో 'విపత్తు నిర్వహణ, ప్రథమ చికిత్స" అనే అంశంపై సదస్సు



కాకినాడ, పెన్‌పవర్: జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మరియు యుసిఇకె ఎన్‌ఎస్‌ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ది.24.03.2018 శనివారం ఉదయం అలూమ్ని ఆడిటోరియం నందు "విపత్తు నిర్వహణ మరియు ప్రథమ చికిత్స" అనే. అంశంపై యూనివర్శిటీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కాగా జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ వైడి.రామారావు, డా.ఆర్‌వి.రమణరావు, డా.విడి.భవానీ, డా.సిహెచ్. సత్యనారాయణ, డా.పాల్ రాజారాం రిసోర్స్‌పర్సన్స్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ప్రమాదాలు సంభవించినపుడు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స ద్వారా అందించే విధానంపె, అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు మంటలను నిలువరించే విధానం, బాధితులను సురక్షితంగా తీసుకురావడం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.అనంతరం ప్రథమ చికిత్స అందించేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రిసోర్స్‌పర్సన్స్, అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు వ్యవహరించవలసిన తీరుపై అగ్నిమాపక అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించి శిక్షణనిచ్చారు.యుసిఇకె ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ ఎం.మధుసూదనప్రసాద్ కార్యక్రమాన్ని పర్యవేక్షించగా స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ & రీసెర్చ్ ప్రోగ్రాం డైరెక్టర్ డా.పిఎస్.ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

